



నెల్లూరి కేశవస్వామి

# వంశాంకురం

ఆ రోజు శుక్రవారం. మధ్యాహ్నపు నమాజు మస్జిద్‌లో చదవాలి. అదొక ఆచారం.. అందుగ్గాను, మీర్ ఇస్లాంఅలీఖాన్ స్నానం చేసి ఇస్త్రీ బట్టలు వేసుకున్నారు. తెల్లని పైజామా, మల్‌మల్ కుర్తా, దాని మీద గోధుమ రంగు సిల్కు శేర్వానీ తల పైన తెల్లని గుడ్డ టోపితో సిద్ధంగా ఉన్నాడు.

పొద్దెక్కి పోతోంది, కాని ఇంకా కొడుకు మీర్ ఇమ్రాన్ అలీఖాన్ రాలేదు. ఎటు వెళ్ళాడో తెలీదు. తాను రోజూ అయిదు పూటలా విధిగా ఇంట్లోనే నమాజు చదువుతాడు. భార్యకూడా చదువుతుంది. కాని కొడుక్కే అశ్రద్ధ. కనీసం శుక్రం పూటైనా మస్జిద్‌కు రాకుండా ఎగ్గొట్టేస్తుంటాడు. ఆ రోజు పొద్దున్నే జ్ఞాపకంచేశాడు కూడాను. అయినా పత్తా లేడు. ఎక్కడికి కెళ్ళాడని బేగంను నాలుగు సార్లు అడిగాడు. ఏదో స్నేహితుల దగ్గరి కెళ్ళాడు, పన్నెండు లోపునే వస్తా నన్నాడని చెప్పింది. పన్నెండు దాటి పోయింది. ఇంకా రాలేదు. వరండాలో కాలు గాలిన పిల్లిలా పచార్లు చెయ్యటం మొదలెట్టాడు. ఆఖరికి విసుగెత్తి గొణుక్కుంటూ, ఒంటరిగానే కార్లో మస్జిద్‌కు వెళ్ళి పోయాడు ఇస్లాంఖాన్.

నమాజు వించి ఖాన్ తిరిగి వచ్చేటప్పటికి కొడుకు డ్రాయింగ్ రూమ్‌లో సోఫాలో కూచుని ఏదో పత్రిక తిరగేస్తున్నాడు. శేర్వానీ గుండీలు విప్పుతూ కొడుకు వేపు రుసరుసా చూశాడు. కాని అతను తల పైకి ఎత్తనేలేదు.

ఖాన్ లోపలికెళ్ళాడు. అక్కడ గది మధ్యలో నమాజు మీద కూచుని వున్న బేగం. నమాజు అయిపోయింది. కళ్ళు మూసుకుని, దోసిలి పైకెత్తి అల్లాను ప్రార్థిస్తోంది. చప్పుడు కాకుండా ప్రక్కనించి వెళ్ళి శేర్వానీ చిలక్కి తగిలించి ఈవల కొచ్చేశాడు. కొడుక్కు ఎదురుగా మరో సోఫాలో కూచుంటూ "ఇమ్రూ!" అన్నాడు.

"జీ, డాడీ".

"ఇవ్వాళ శుక్రవారం, జ్ఞాపక ముందా?"

"ఉంది డాడీ".

"అయినా నమాజు ఎగ్గొట్టేశావు."

"లేదు డాడీ. చదివాను".

"చదివావా?. . .ఎక్కడ"

"అక్కడే. మస్జిద్‌లో".

"ఏ మస్జిద్‌లో?"

"ఎయిర్ ఇండియా ఆఫీసు కెళ్ళాను కదా,అక్కడే ఒక మస్జిదుంది."

"మరి నాతోపాటు వస్తా నన్నావు?"

"అన్నాను, కాని పొద్దు పోయిందని".

ఖాన్ అనుమానంగా చూశాడు. ఉండబట్టలేక, "నిజంగా చదివావా?" అన్నాడు.

"అదేమిటండీ. వాడు చదివాను మొర్రో అంటూంటే నమ్మరే? ఇలాంటి విషయాల్లో అబద్ధా లాడతారా ఎవరైనా?" అంటూ వచ్చింది బేగం.

'నిజమా?' అన్నట్లు తల్లినీ, కొడుకునీ మార్చి మార్చి చూశాడు ఖాన్.

"సర్లెండి, లేవండి భోజనం చేద్దాం. అరే నూరే! దస్తర్‌ఖాన్ వెయ్యి" అంటూ లోపలి కెళ్ళిపోయింది

# కరెస్పాండెన్స్ కోర్సుల స్కూలు

## SCHOOL OF CORRESPONDENCE COURSES

ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం-530003.

ఫోన్ : 4871 **Extn. 225**

## ప్ర క ట న

బి. ఏ. / బి కామ్. కోర్సులకు సాంప్రదాయకమైన ఎట్టి విద్యార్హత గాని లేకుండ సరాసరి ప్రవేశమునకు ప్రవేశ పరీక్ష (Entrance Examination)

1980—81 విద్యా సంవత్సరమునకు కరెస్పాండెన్స్ కోర్సుల క్రింద బి.ఏ. / బి. కామ్. లలో చేర్చుకొనబడుటకు ప్రవేశ పరీక్షలకు భారత దేశమున నివసించుచున్న అభ్యర్థుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్తి చేయబడిన దరఖాస్తులు తీసికొనబడుటకు కడపటి తేదీ 2—4—1980. రూ. 50/—ల అపరాధ రుసుముతో దరఖాస్తులు 22—4—1980 వరకు తీసికొనబడును.

1—7—1980 నాటికి అభ్యర్థులు 20 సంవత్సరముల వయస్సు నిండినవారై యుండవలెనను తప్ప ప్రవేశ పరీక్షలో చేర్చుకొనబడుటకు ఎట్టి కనీసార్హతయును అక్కరలేదు. ప్రవేశ పరీక్ష ప్యాసయిన అభ్యర్థులు కరెస్పాండెన్స్ కోర్సుల స్కూలులో మాత్రమే ఆయా కోర్సులలో చేర్చుకొనబడుటకు అర్హులు.

ప్రవేశ పరీక్షలు 1980, జూన్‌లో యూనివర్సిటీ కాలేజి, వాల్తేరు, డి.ఎన్.ఆర్. కాలేజి, భీమవరం మరియు ఆర్ట్సు అండ్ సైన్సు కాలేజి, బాపట్ల యందు జరుపబడును.

బి.ఏ. మరియు బి.కామ్ ప్రవేశ పరీక్షలకు నాలుగు పేపర్లు ఉండును.

ప్రవేశ పరీక్ష దిగువ సబ్జక్టులలో జరుపబడును:

1. మూడు సంవత్సరముల బి.ఏ. డిగ్రీ కోర్సులో ప్రవేశమునకు:
   ( పరీక్ష మీడియం: ఇంగ్లీషు లేక తెలుగు** )
   పేపర్— **I** — ఇంగ్లీషు.
   పేపర్— **II** — తెలుగు లేక హిందీ లేక ఉర్దూ
   గ్రూపు సబ్జక్టులు: దిగువ సబ్జక్టుల నుంచి రెండు పేపర్లు:
   1. హిస్టరీ, 2. ఎకనమిక్స్, 3. పొలిటిక్స్, 4. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్.
2. మూడు సంవత్సరముల బి.కామ్ డిగ్రీ కోర్సులో ప్రవేశమునకు:
   (పరీక్ష మీడియం: ఇంగ్లీషు లేక తెలుగు )**
   పేపర్— **I** —ఇంగ్లీషు
   పేపర్— **II** —తెలుగు లేక హిందీ లేక ఉర్దూ
   గ్రూప్ సబ్జక్టులు: పేపర్ **III** — కామర్స్ **I**
   పేపర్ **IV** —కామర్స్ **II**

** అభ్యర్థులు తాము కోరుకొనుచో గ్రూపు సబ్జక్టులను తెలుగు మీడియంలో వ్రాయవచ్చును. కాని, ప్రవేశ పరీక్ష ప్యాసయిన పిమ్మట వారు డిగ్రీ కోర్సులకు, ఈ స్కూలు ఇంగ్లీషు మీడియంలో మాత్రమే బోధన ఇచ్చుచున్నది గనుక, తాము ఎంచుకొను గ్రూపు సబ్జక్టులను ఇంగ్లీషు మీడియంలో మాత్రమే వ్రాయవలసియుందురు. ఇప్పుడు మీడియంను ఎంచుకొనుటలో విద్యార్థులు దీనిని దృష్టి యందుంచుకొనవలెను.

చేరదలచిన అభ్యర్థులు మనియార్డరుద్వారా రూ. 5/ లు (అయిదు రూపాయలు మాత్రమే) పంపుచు సిలబస్, దరఖాస్తు ఫారము, నమూనా ప్రశ్నాపత్రములు వగైరా కొరకు దిగువ సంతకముదారుకు వ్రాయవచ్చును. ఏ పరీక్షకు సిలబసు కావలెనో ఆ పరీక్ష పేరును వారు మనియార్డరు కూపనులో స్పష్టముగా వ్రాయవలెను. దరఖాస్తుఫారము, ప్రాస్పెక్టసు వగైరా 1980, ఫిబ్రవరి మొదటి వారమునుంచి మాత్రమే జారీ చేయబడును.

రెండవభాషగా ఉర్దూ తీసుకొనగోరు అభ్యర్థులు ఆ విషయమును, అట్టి అభ్యర్థులకు ఈ ఆఫీసు ఉర్దూ ప్రశ్నాపత్రములను మాత్రమే పంపగలందులకు, మనియార్డరు కూపనులో తెలుప ప్రార్థితులు.

ఈ స్కూల్‌లో క్యాష్ కౌంటర్ తెరువబడియున్నది. చేరదలచిన అభ్యర్థులు అన్ని పని దినములలోను మ. 2 నుంచి సా. 4 గం.ల మధ్య వచ్చి ఈ క్యాష్ కౌంటరునందు డబ్బు చెల్లించవచ్చును.

వాల్తేరు
18—1—1980

ప్రొఫెసర్ ఎస్. చంద్రశేఖర్
గౌరవ డైరెక్టర్


బేగం.

దస్తర్‌ఖాన్ పైన శుక్రవారం నాటి స్పెషల్ వంటకాలన్నీ అమర్చబడ్డాయి. పరాటాలా, ఖీమా, కోడికూర, దాల్చా, బగారా బంగాళాదుంపలు, ఖుబ్బానీకా మీఠా, ముర్గ్ కుర్మా వాటి చుట్టూ కూర్చుని తినటం మొదలెట్టారు.

రెండు ముద్దలు తిన్నాక ఖాన్ తలెత్తి అడిగాడు "ఏర్ ఇండియా ఆఫీసు కెందుకు కెళ్ళావు?"

"పాస్ పోర్ట్, వీసా రెండూ వచ్చేశాయి. పాసేజి సంగతి కనుక్కుందామని. . ."

"ఎప్పుడు వెళుతున్నావు?"

"వచ్చే నెల లోగో, ఆ పై నెలలో వెళ్ళాలనుకుంటున్నాను."

". . .ఒక్కడివేనా?"

"మరి?"

"పెళ్ళేదు".

"డాడీ?" నోటి ముద్ద ఆపి ఆశ్చర్యంగా తండ్రి కేసి చూశాడు ఇమ్రాన్.

"నజ్మా మాట మరిచిపోయావా?"

"నజ్మా మాటా? ... నజ్మా మాటేమిటి?"

"తెలీనట్టు నటించకు. నజ్మా నీకు కాబోయే భార్య. పెళ్ళయ్యాక ఇద్దరూ కలిసే వెళ్ళాలి."

"డాడీ! నే నిదివరకూ చెప్పాను,నేను నజ్మాను పెళ్ళిచేసుకోలేనని."

"ఏం, ఎందుకు చేసుకోలేవు?"

"... నజ్మా నాకు చెల్లెలవుతుంది."

"స్వంత చెల్లెలా?"

"కాకపోవచ్చు, కాని పెదనాన్న కూతురు."

"అందుకే చేసుకోవా లంటున్నాను. అన్నయ్య చనిపోయే ముందు, చేతిలో చెయ్యి వేసి వాగ్దానం చేశాను, నజ్మాను నా కోడలిగా చేసుకుంటానని."

"డాడీ! అలాంటి రక్త సంబంధాలు మంచివి కావు."

"మంచివి కావా? మీ అమ్మ నాకేమవుతుందో తెలుసా? స్వంత బాబాయికూతురు,నాకేమయింది? మన మతంలో ఇలాంటివి ఆదినించీ జరుగుతూనే ఉన్నాయి. ఏమైందనీ?"

"సైంటిఫిక్‌గా మంచిది కాదనీ ..."

"ఎవ రా అన్నది? ... నీ కాఫిర్ స్నేహితులే కదూ?"

"డాడీ!"

"ఏం, అలా ఉలిక్కిపడతావేం? కాఫిర్ అంటే తిట్టు కాదు. ఇస్లాం మతంలో నమ్మకంలేని వాళ్ళందర్నీ మనం కాఫిర్లంటాం, అంతే ... నాకు తెలుసు, నీకు హిందూ స్నేహితు లున్నారని. నాకూ ఉన్నారు. అందులో తప్పులేదు. మనం భారతదేశంలో ఉంటున్నాము. అందరితోనూ కలిసి మెలిసి ఉండాలి. కాని ఎవరి సాంప్రదాయాలు వారు పాటించాలి. పోనీ, నీ ఆ హిందూ స్నేహితుల్ని ఒక మాట అడుగు."

ఏమన్నట్టు చూశాడు ఇమ్రాన్.

"వాళ్ళ మేనమామ కూతుర్ని ఎందుకు పెళ్ళి చేసుకుంటారట?"

అంతవరకూ మౌనంగా భోంచేస్తున్న బేగం "నిజంగానా?" అంది.

"మేనమామ కూతుర్నే కాదు, అక్కయ్య కూతుర్ని కూడా చేసుకుంటారు. చాలా ఇష్టంగా కూడా చేసుకుంటారు. అవి రక్త సంబంధాలు కావా? వాళ్ళు కేమవుతోందని? ... ఇలాంటి పిచ్చి పిచ్చి ఊహాలు ఊహించక నేను చెప్పినట్టు చెయ్యి. వెంటనే నజ్మాను పెళ్ళిచేసుకో. ఇద్దరూ కలిసే అమెరికా వెళ్ళండి. కావలసిన డబ్బంతా నేను సర్దుతాను."

ఇమ్రాన్ ఇబ్బందిగా కదిలాడు. నిస్సహాయంగా తల్లి కేసి చూశాడు. ఆమె తల వంచుకుని తింటోంది. ఆఖరి అస్త్రంగా అన్నాడు: "డాడీ! నేను వెళ్ళేది పై చదువులకోసం."

"అవును, అందుకే డబ్బు సర్దుతా నంటున్నాను."

"కాని నజ్మా ..."

"నజ్మా నీ చదువుకేం అడ్డురాదు. పైగా నీకు అన్ని విధాలా తోడు నీడగా ఉంటుంది. వంటచేసి పెడుతుంది. ఎక్కడో హాస్టల్లో పడుండటం కంటే ఇంటి పట్టున భోంచేసి, త్వరగా కోర్సు పూర్తి చేసి తిరిగి వచ్చెయ్యొచ్చు."

ఇమ్రాన్ త్వరత్వరగా ముగించేసి లేచాడు.

"అరె, అదేమిట్రా? స్వీట్ తినవూ? నీకు ఇష్టమైందని" అన్నది తల్లి.

అంతలో తండ్రి అందుకున్నాడు: "ఇమ్రూ! ఒక్క మాట విని వెళ్ళు ... నువ్వు అమెరికా వెళ్ళినా, వెళ్ళకపోయినా ఒక్కటే. కాని నజ్మాను పెళ్ళి చేసుకోవటం మాత్రం ఖాయం. నువ్వు మూర్ఖంగా ఆలోచిస్తూ మొండికేసి చేసుకోకపోతే, నీకూ నాకూ సంబంధ ముండదని మాత్రం గ్రహించు."

ఇమ్రాన్ మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

ఇమ్రాన్ మనసంతా అల్లకల్లోలమై పోయింది. తన గదిలో కెళ్ళి వెల్లకిలా పడుకుని తీవ్రంగా ఆలోచించటం మొదలెట్టాడు. ఎటూ పాలుపోవటంలేదు.

ఇంతలోకి "ఇమ్రూ బేటే! ..." అంటూ తల్లి వచ్చింది. ఒక చేతిలో స్వీట్ ప్లేటూ, రెండో చేతిలో నీళ్ళ గ్లాసూ ఉన్నాయి. ఇమ్రాన్ దిగ్గున లేచి కూర్చున్నాడు, "ఏమిటి మమ్మీ?" అంటూ.

"నువ్వు స్వీట్ తినకుండా వచ్చేశావేరా?"

"ఒద్దు మమ్మీ!"

"ఎందుకొద్దూ? ఎంత రుచిగా అయిందో చూడు. నీకోసమే చేశాను. ఏదీ, నోరు తెరువు తినిపిస్తాను" అంటూ ముందుకొచ్చింది.

ఇమ్రాన్ తానే ప్లేట్ అందుకుని మెల్లిగా తినటం మొదలెట్టాడు. ప్రక్కనే కూచుంది తల్లి. కొడుకు వీపు నిమురుతూ అంది, "నాన్నగారి మాటలకు బాధ పడుతున్నావా? ఆయన మాటలు కటినంగానే ఉంటాయి, కాని మనసు వెన్న పూస."

ఇమ్రాన్ మౌనంగా ఉన్నాడు.

"ఇమ్రూ! ఒక్క విషయం అడుగుతాను, నాతో దాచకుండా నిజం చెబుతావు కదూ?"

"ఏమిటి మమ్మీ?"

"..నువ్వే అమ్మాయినైనా ప్రేమించావా? పెళ్ళి చేసుకుంటానని వాగ్దానం చేశావా?"

"లేదు. లేదు మమ్మీ!" అనేశాడు. కాని వెంటనే 'అరె. పొరపాటు చేశానా?' అని అనుకున్నాడు. మరో అమ్మాయిని ప్రేమించానని బొంకి ఉంటే నజ్మాతో పెళ్ళి తప్పిపోయేదేమో అనిపించింది. కాని, దేవతా స్వరూపిణి తల్లి ఎదుట తాను అబద్ధాలాడాలనుకున్నా ఆడలేడు. తాను నిజంగానే మరో అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనుకున్నా అది జరిగే పని కాదు. తండ్రి ఏంతమాత్రం ఒప్పుకునే వాడు కాదు, శతమొండి.

"మరింకేం?" అంటోంది తల్లి. "నజ్మాను ఎందుకు కాదంటున్నావు?"

"చెప్పాగా మమ్మీ! ఆ అమ్మాయిని నే నింత వరకూ ఆ దృష్టితో చూడలేదు."

"పోనీ, ఇప్పుడు చూడూ. నజ్మాకు ఏం తక్కువైందనీ? అందంలో అందం, చదువులో చదువూ నీతో అన్ని విధాల తులతూగుతుంది. దాన్ని ఈ ఇంటి కోడలుగా తీసుకు రావాలని నీ నాన్నగారికే కాదు, నాకూ ఎంతో ఉబలాటంగా ఉంది. 'పిన్నీ! పిన్నీ!' అంటూ నా వెంట వెంట తిరుగుతూంటే నా మనసు నిండుగా ఉంటుంది.. బాబూ! నా మాట విను. నీ నాన్నగారిని ఎదిరించి లేనిపోని గొడవలు తెచ్చి పెట్టకు. ఆయన సంగతి నీకు తెలిసిందేగా, అన్నంత పని చేస్తారు. నువ్వు మాకు ఒక్కగా నొక్క కొడుకువి. నిన్ను వదిలి ఉండలేను రా.." గొంతు జీర పోయింది. కళ్ళల్లో నీళ్ళు ఉబికాయి.

"అరె, అదేమిటి మమ్మీ! ఏడుస్తున్నావా?"

చీర కొంగు నోటి కడ్డంగా పెట్టుకుని, వెక్కివెక్కి ఏడుస్తూ కొడుకు మీదికి ఒరిగి పోయింది. ఇమ్రాన్ వెంటనే ప్లేటు పక్కన పెట్టేసి తల్లిని పొదివి పట్టుకున్నాడు. ఇద్దరూ అలా కొంత సేపు ఉండిపోయారు.

చివరికి ఇమ్రాన్, వణుకు స్వరంతో, "సరేలే, మమ్మీ, నీ ఇష్టప్రకారమే కానీయండి" అన్నాడు.


తల్లి గబుక్కున లేచి, కళ్ళు తుడుచుకుని, కొడుకు నొసట ముద్దు పెట్టుకుని, మెటికలు విరిచి, "చల్లగా బ్రతుకు బాబూ!" అంటూ గబగబా బైటికెళ్ళింది, ఆ సువార్త భర్త చెవిలో వేద్దామని.

ఇమ్రాన్ సాలోచనగా ఉండిపోయాడు.

ఇమ్రాన్‌కు ఇష్టం లేకుండానే, నజ్మా ఇష్టాఇష్టాలు కనుక్కోకుండానే, ఇద్దరికీ వైభవోపేతంగా పెళ్ళి జరిగి పోయింది. అందరి కంటె ఎక్కువ సంతోషించింది నజ్మా తల్లి. ఒక్కర్తే కూతురు, పరాయి ఇంటికి పోకుండా, తమ కుటుంబంలో కోడలుగానే ఉండిపోయిందని ఎంతో మురిసి పోయింది. భర్తతో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న మరిదిని శ్లాఘించింది.

నజ్మా కూడా పాస్‌పోర్ట్, వీసా సంపాదించే సరికి రెండు నెలలు పట్టింది. ఇద్దరూ జంటగానే అమెరికాకు ప్రయాణం కట్టారు.

ఇస్లాంఖాన్ అనుకున్నట్టే ఇమ్రాన్ ఏణ్ణర్థం లోగా ఇంజనీరింగులో ఎమ్. ఎస్. పూర్తి చేశాడు. కాని ఖాన్ అంచనా ప్రకారము కొడుకు వెంటనే ఇండియాకు తిరిగి రాలేదు. అమెరికాలోనే ఒక పెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మంచి జీతంమీద ఉద్యోగానికి కుదురుకున్నాడు. అది విని ఖాన్ మండి పడ్డాడు. తల్లులిద్దరూ కూడా బాధ పడ్డారు. ఇంటికి వచ్చెయ్యమనీ, ఇక్కడ కూడా ఉద్యోగం దొరకొచ్చనీ, దొరక్కపోయినా ఫరవాలేదనీ రాశారు. దానికి జవాబుగా ఇమ్రాన్, తన డిగ్రీకి ఇప్పుడు ఇండియాలో అట్టే విలువ ఉండదనీ, కొన్నాళ్ళపాటు అక్కడ కంపెనీలో అనుభవం సంపాదించి, కొంత డబ్బు కూడబెట్టి, తిరిగొచ్చి హైదరాబాద్‌లోనే స్వంతంగా ఒక చిన్న ఫాక్టరీలాంటిది స్థాపించాలని ఉందని రాశాడు. దాంతోపాటు మరో తియ్యని వార్త కూడా అందజేశాడు. నజ్మాకు మూడో నెల నడుస్తూందని. ఆ వార్త పెద్దవాళ్ళు ముగ్గుర్నీ పరవశుల్ని చేసింది. నజ్మా తల్లి కూతురి ఆరోగ్యం గురించి ఆందోళన పడ్డది. అక్కడ పరాయి దేశంలో ఎలా ఉంటుందో ఏమో, వెంటనే వచ్చేయమని ఆదుర్దాగా రాసింది. దానికి నజ్మానే సమాధానమిచ్చింది. తానిప్పుడిప్పుడే ఇమ్రాన్‌ను ఒంటరిగా వదిలి రాననీ, తనకేం ఫరవాలేదనీ, మంచి డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుంటూనే ఉన్నాననీ, ఆరునెలలు నిండాక వస్తాననీ రాసింది. నిజంగానే ఆరు నెలలు నిండంగానే నజ్మా వచ్చేసింది. ఇమ్రాన్‌కు శలవు లేక రాలేదు. కాన్పు సమయానికి



తాజా వార్తలకు
ఆంధ్రప్రభ దిన పత్రిక
చదవండి


కేశ సంపదకు
రీటా


స్త్రీలూ పురుషులూ వాడవచ్చును
సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది

వస్తానన్నాడు. ఖాన్ బొంబాయి వెళ్ళి కోడల్ని రిసీవ్ చేసుకుని ఇంటికి పిలుచుకొచ్చాడు. వారం రోజులుండి తల్లివారింటికి వెళ్ళిపోయింది నజ్మా.

కానుపు కోసం అందరూ ఆదుర్దాగా ఎదురు చూస్తున్నారు. మగ బిడ్డే పుట్టాలని అందరూ కోరుకుంటున్నారు. ఖాన్ ప్రతి గురువారం దర్గా కెళ్ళి ఫాతెహా ఇచ్చి వస్తున్నాడు.

రెండు నెలలు గడిచాయి,

ఉన్నట్టుండి ఒకరోజు నజ్మా కడుపులో మెల్లి మెల్లిగా నెప్పులు ఆరంభమైనాయి. అవే తగ్గి పోతాయి లెమ్మనుకుని ఎవరితోనూ చెప్పలేదు. కాని రాత్రి వరకు నెప్పులు కాస్త తీవ్రమైనాయి. జ్వరం కూడా వచ్చేసింది. తల్లితో చెప్పింది. ఆమె వెంటనే మరిదికి కబురు చేసింది. ఖాన్, బేగం పరుగెత్తుకుంటూ వచ్చారు. ఫామిలీ డాక్టరు ఆబిదాకు ఫోన్ చేసి పిలిపించారు. ఆమె పరీక్ష చేసి, "మరేం ఫరవాలేదు, ఇవి కానుపు నెప్పులు కావు, తగ్గి పోతాయి" అని ఏవో మందులు రాసిచ్చి వెళ్ళి పోయింది.

మందుల వల్ల నెప్పులు కాస్త తగ్గాయి కాని జ్వరం తగ్గ లేదు. వరసగా వస్తూనే ఉంది. డాక్టర్ మందులు మార్చి మార్చి ఇచ్చింది. ఇంజక్షన్లూ ఇచ్చింది. అయినా లాభం లేకపోయింది. గైనకాలజిస్టుగా బాగా పేరు గడించిన డాక్టర్ ఆబిదా క్కూడా అంతుపట్టలేదు. నజ్మాను గుచ్చి గుచ్చి అడిగింది—ఏమేం చేసిందో? ఏమేం తిన్నదో? నజ్మా దాచకుండా అన్నీ చెప్పేసింది—ఒకటి తప్ప. కడుపులోని బిడ్డకి బాగా పుష్టినిస్తుందన్న నమ్మకంతో, నజ్మా తల్లి, తన ముత్తవ్వల దగ్గర్నించీ వంశపారంపర్యంగా వస్తూన్న ఏవో చిట్కా మందులు స్వయంగా తయారు చేసి, కూతురు చేత బలవంతాన తినిపించింది. దానివల్లే ఈ నెప్పులూ, జ్వరమేమో అన్న అనుమానం నజ్మా మనసులో మెదలాడుతున్నా పైకి ఒకమాటా పెకల్నివ్వలేదు. తల్లి కళ్ళల్లో భయమూ, దోషిత్వమూ పెనుగులాడటం చూసి, నజ్మాకు తల్లి మీద అంతులేని జాలీ, ప్రేమా పుట్టుకొచ్చేవి. కళ్ళు మూసుకుని బాధనంతా అణచుకుని మవునంగా పడుకుని ఉండేది.

డాక్టర్ ఆబిదాకు ఎటూ పాలుపోక ఇతర డాక్టర్లకి చూపించింది. అందరి సలహా మీద నజ్మాను నర్సింగ్ హోంలో చేర్పించారు. ఏవేవో పరీక్షలు చేయించారు. కొత్త కొత్త మందులు బొంబాయి నించి తెప్పించి వాడారు. అయినా అంతు దొరకని రోగం అణగిపోలేదు. రోజురోజుకూ నజ్మా నీరసించి పోతూంది. బాధ భరించలేక పోతూంది.

డాక్టర్ ఆబిదా సలహా మీదే ట్రంక్ కాల్ చేసి ఇమ్రాన్‌కు అంతా చెప్పేశారు. తనకు ముందే ఎందుకు చెప్పలేదని కోప్పడ్డారు. వెంటనే బయలు దేరి వచ్చాడు.

ఇమ్రాన్‌ను చూడగానే నజ్మాకు ప్రాణం లేచి వచ్చినట్టయింది. నజ్మాను ఒక్క క్షణం కూడా వదలకుండా రాత్రింబవళ్ళు అక్కడే గడుపుతున్నాడు ఇమ్రాన్. డాక్టర్ ఆబిదాను ప్రశ్నల పరంపరతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు.

తొమ్మిది నెలలు నిండుతున్నాయి. శిశు ప్రసవం కావడానికి ఇంక పదిహేను రోజులు మాత్రం మిగిలి ఉన్నాయి. ఆబిదాకు అదుర్దా హెచ్చింది. తీవ్రంగా ఆలోచించింది. చివరికి ఒకే ఒక్క ఆశ కనిపించింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గైనకాలజిస్ట్ డాక్టర్ దేశాయ్‌ని పిలిపించి చూపించాలి. ఆయన ఏం చెయ్యలేకపోతే ఇంకె వ్వరూ ఏం చెయ్యలేరు. ఖాన్, ఇమ్రాన్‌లను పిలిపించి తన ఉద్దేశం వెల్లడి చేసింది. వాళ్ళు వెంటనే ఒప్పుకున్నారు. రెండో రోజే ఇమ్రాన్ బొంబాయి వెళ్ళి డాక్టర్ దేశాయ్‌ని ప్రతిమాలి, ప్లేన్లో పిలుచుకొచ్చాడు.

డాక్టర్ దేశాయ్ నజ్మాను నిశితంగా పరీక్షించాడు. అన్ని రిపోర్టులూ చదివాడు. కొత్తగా ఎక్స్‌రేలు తీయించి చూశాడు. ఆఖరికి ఆబిదాతోనూ, ఆమె పిలిపించిన మరో ఇద్దరు ముగ్గురు గైనకాలజిస్టులతోనూ సుదీర్ఘంగా ఒక గంటసేపు చర్చలు జరిపారు. ఆ తర్వాత బొంబాయికి ప్రయాణం కట్టాడు.

ఇమ్రాన్ ఆయనతోబాటు ఏర్‌పోర్ట్ దాకా వెళ్ళాడు. నజ్మా సంగతి చెప్పమని వేడుకున్నాడు. ఆయన మరేం ఫరవాలేదు, అంతా ఆబిదాకు చెప్పాను, ఆమెని వెళ్ళి కలుసుకోమని చెప్పి వెళ్ళిపోయాడు.

ఇమ్రాన్ నేరుగా ఆబిదా ఇంటికి వెళ్ళాడు. అప్పటికి సాయంత్రమైంది. ఆబిదా తన కన్సల్టేషన్‌రూంలో పేషంట్లని చూస్తోంది. ఇమ్రాన్‌ను చూడగానే, "వో, నువ్వా. . వెళ్ళి డ్రాయింగ్ రూంలో కూచో, నేను వీళ్ళని చూసి వస్తాను" అని చెప్పి పంపించింది.

ఇమ్రాన్ ఇంట్లోకెళ్ళి డ్రాయింగ్ రూంలో కూచున్నాడు. నౌకరు టీ తెచ్చినా తాగకుండా, ఆబిదా కోసం అసహనంగా నిరీక్షిస్తూ కూచున్నాడు. ఆబిదా లోపలికొచ్చేసరికి ఒక గంట పట్టింది. ఇమ్రాన్ దిగ్గున లేచి నిల్చున్నాడు. వెళ్ళి ఆబిదా చేతులు పట్టుకుని, "ఆంటీ! చెప్పు ఆంటీ! డాక్టర్ దేశాయ్ ఏం చెప్పారు?" అని అడిగాడు.

"నువ్వు ఆయనతో ఏర్‌పోర్ట్‌దాకా వెళ్ళావుగా— ఆయన్ని అడగలేదా?"

"అడిగాను, కాని ఆయనేం చెప్పలేదు. అంతా నిన్నే అడగమన్నాడు."

"సరే రా. ముందు భోంచేద్దాం."

"భోజనమా?. .ఊహూ. .నేను భోంచెయ్యను."

"ఎందుకు చెయ్యవు?"

"ముందు చెప్పు."

"చెబుతా నన్నానుగా. మీ నాన్నగారు, అమ్మగారు కూడా వస్తున్నారు. ఇందాక ఫోన్ చేశారు. నువ్వు ఇక్కడే ఉన్నావని చెప్పాను. అందరికీ ఒకేసారి చెబుతాను. రా, చేతులు కడుక్కో" అంటూ లోపలికెళ్ళింది.

ఆబిదా బట్టలు మార్చుకుని వచ్చేసరికి ఇమ్రాన్ ఇంకా అలానే నిలుచుని ఉన్నాడు.

"అరె, అదేమిటి, ఇంకా అక్కడే ఉన్నావా? రా, రా." అంటూ చెయ్యి పుచ్చుకుని లాక్కెళ్ళింది.

ఇమ్రాన్ చేతులు కడుక్కుని, వచ్చి డైనింగ్ టేబులు మీద, ఆబిదాకు ఎదురుగా కూచున్నాడు



ఆబిదా వైపే చూస్తూ.

"ఊఁ, తిను—ఇవ్వాళ్ళ వంటకాలు ఎలా ఉన్నాయో చెప్పాలి. వంటవాడు కొత్తగా వచ్చాడు" అన్నది ఆబిదా.

"ఆంటీ! నన్నెందుకిలా వేధిస్తావు? నజ్మాగురించి తెలుసుకోవాలని నామనసెంత తహ తహలాడుతుందో తెలీదా?"

"తెలుసుకొని నువ్వింకా చిన్న పిల్లవాడిలాగే ఉండి పోయావని తెలీదు. యూ ఆర్ ఎ గ్రోనప్ మాన్ నౌ, మై బాయ్! బి బ్రేవ్."

"అంటే. . నజ్మా . . . . నజ్మా..." కంఠం రుద్ధ పడి పోయింది.

"అరె, అదేమిటి, అలా బెంబేలు పడి పోతావేం?"

"మరి, నజ్మా. . నా నజ్మా బ్రతక దన్నావు..."

"ఛ ఛ! అవేం పాడు మాటలు? ఎవరన్నారు నజ్మా బ్రతకదని?"

ఒక్క సారి ఆశగా—"బ్రతుకుతుందా? నిజంగా బ్రతుకుతుందా ఆంటీ?" అంటూ లేచి ఆబిదా దగ్గరి కెళ్ళాడు.

"కూచో కూచో. నజ్మా బ్రతుకుతుంది, తప్ప కుండా బ్రతికే ఉంటుంది. ఆ హామీ నే నిస్తాను. నువ్వు నిదానంగా కూచుని భోం చెయ్యి, నన్నూ చెయ్యనీయ్."

ఇమ్రాన్ మారు మాట్లాడకుండా వెళ్ళి కూచు న్నాడు. అయిష్టంగానే రొట్టె ముక్క నోట్లో పెట్టు కున్నాడు.

ఇంతలోకి ఇస్లాంఖాన్, బేగం వచ్చారు. డ్రాయింగ్ రూంలో కూచున్నాడు. ఆబిదా భోజనం ముగించి లేచింది. ఇమ్రాన్ తినీ తిననట్టు తిని లేచాడు. ఇద్దరూ డ్రాయింగ్ రూంలోకెళ్ళి కూచున్నారు.

"చెప్పండి డాక్టర్! ఇవ్వాళేం జరిగింది? డాక్టర్ దేశాయ్ ఏం తెల్చారు?" ఖాన్ అడిగాడు.

"చెబుతాను. . నేను చెప్పేది మీరంతా నిదా నంగా వినాలి. ఆ తర్వాత ఒక నిర్ణయానికి వద్దాం."

"నిర్ణయానికా?" ఇమ్రాన్ ఆర్తోక్తిలో అడి గాడు.

"అవును... పూర్ గర్ల్! ఎలా వచ్చిందో ఏమో నజ్మాకు రాకూడని రోగం వచ్చింది. బ్రతికి బయట పడాలంటే ఒకే ఒక్క మార్గముంది. వెంటనే ఆపరేట్ చేసి శిశు పిండాన్ని బయటికి లాగి వేయాలి."

"అలాగే కానీండి ఆంటీ!"

"కాని శిశువు బ్రతకదు."

"ఓ. . అయినా ఫరవాలేదు. నజ్మా బ్రతికితే నాకంతే చాలు. అలాగే చేసెయ్యండి"

"అంతేకాదు. మరో దారుణం కూడా జరుగు తుంది."

"ఏమిటది?"

"గర్భకోశాన్ని తీసివెయ్యాల్సి ఉంటుంది."

"అంటే. . . అంటే. . ?"

"నజ్మాకింక పిల్లలు కలగరు."

"ఓ మై గాడ్!" తలపంచేసుకున్నాడు ఇమ్రాన్.

"యా అల్లా!" అని వెక్కివెక్కి ఏడవటం మొదలెట్టింది బేగం. ఖాన్ ముఖ కవళికలు ఒక్క సారి గంభీరంగా మారాయి.

ఆబిదా అందరి ముఖాలకేసి చూస్తూ ఉండి పోయింది.

కాసేపటి తర్వాత ఇమ్రాన్ మెల్లిగా తలెత్తి దీనంగా ఆబిదా కళ్ళల్లోకి చూస్తూ—"మరో మార్గం లేదా ఆంటీ?" అన్నాడు.

"ఉంది."

"ఉందా?. .ఏమిటది?" ఆశగా అడిగాడు.

". .గర్భంలోని శిశువు ఇంకా బ్రతికే ఉంది. జాగ్రత్తగా ఆపరేట్ చేసి సజీవంగానే బయటికి తియ్యవచ్చు. కానిఅందులో పెద్ద ప్రమాదముంది."

"ప్రమాదమా?"

"అవును. .తల్లి ప్రాణానికే ముప్పు రావచ్చు."

"మై గాడ్!. .నో నో. . ." దాదాపు అరిచి నట్టుగా అన్నాడు.

"తల్లి ప్రాణం కూడా కాపాడే అవకాశాలు లేవా డాక్టర్?" ఖాన్ అడిగాడు.

"చాలా తక్కువ. దాదాపు లేనట్టే అనుకోవాలి."

"అయితే వద్దు. అలాంటి ఆపరేషన్ అసలే వద్దు. నజ్మా ప్రాణం దక్కించండి ఆంటీ! నాకంతే చాలు." ఆవేశంగా అన్నాడు ఇమ్రాన్.

". . .మీరేమంటారు ఖాన్‌గారు?"

"డాడీ మాత్రం ఏమంటారు ఆంటీ? ఎవరైనా

ఇంకేమంటారు?"

"ఇమ్రాన్! నువ్వు కాస్త వూర్కో, ఆవేశపడకు," ఖాన్ మెల్లిగానే మందలించాడు. "ఆ, ఒక్కటి చెప్పండి డాక్టర్! గర్భంలో ఉన్న శిశువు మగా, ఆడా?"

"ఏమో నాకు తెలీదు. నిర్ధారణగా చెప్పలేము."

"మగబిడ్డ అని నాకు నమ్మకంగా ఉంది."

"కావచ్చు."

"అయితే నాకు మనవడే కావాలి. వంశాన్ని నిలబెట్టే మనవడు కావాలి."

"డాడీ! !. .ఒక్కసారి ఎలుగెత్తి అరిచి లేచి నిల్చున్నాడు ఇమ్రాన్. "మీరు. .మీరు ఇంత దారుణంగా ఆలోచిస్తారని నేను కలలో కూడా అనుకోలేదు. మీ అన్న కూతుర్నే హత్య చెయ్యడానికి తలపెడ్తారా? షేం. .ఆంటీ! అలా జరగటానికి వీల్లేదు. ఒక్కనాటికీ జరగనివ్వను. నజ్మా లేకుండా నేను బ్రతికి ఉండలేను. .ఆంటీ! ఆంటీ! నా నజ్మాను ఎలాగేనా కాపాడండి, మీ కాళ్ళు పట్టుకుంటాను" అంటూ అబిదా కాళ్ళు పట్టుకోబోయాడు.

"అరెరే, ఇదేమిటి? లే, లే. .నేను మరోలా చేస్తానా బాబూ? నువ్వు కోరినట్టే చేస్తాను."

"థాంక్స్! ఆంటీ, థాంక్స్! వెళ్తున్నాను. నజ్మా దగ్గరికెళ్తున్నాను. ఇక్కడ ఒక్క క్షణం కూడా ఉండలేను," అంటూగబగబా వెళ్ళిపోయాడు.

చాలాసేపటి వరకూ ముగ్గురూ మౌనంగానే ఉండిపోయారు. బేగం కంటి ధార కారుతూనే ఉంది.

"చూడండి డాక్టర్! ఇమ్రాన్ ఇంకా చిన్నవాడు. ముందూ వెనకలు గ్రహించే జ్ఞానం లేదు. వాడు మా వంశానికి ఒక్కడే కొడుకు. వాడిక్కూడా సంతానం లేకపోతే మా వంశం ఇంతటితో అంతం చెందుతుంది. అది నేను సహించలేను. కాబట్టి నా మాట విని అల్లా పైన భరోసా వేసి శిశువుని సజీవంగానే తియ్యండి. మా అదృష్టం బావుంటే నజ్మా కూడా బ్రతుకుతుంది."

"క్షమించాలి. నేనలా చెయ్యలేను."

"ఏం, ఎందుకు చెయ్యలేరు?"

"నజ్మా చిన్న పిల్ల కాదు, వివాహిత. ఆమె విషయంలో తుది నిర్ణయం తీసుకునే హక్కు ఒక్క భర్తకే ఉంటుంది, మరెవ్వరికీ చెందదు."

"మేము వాడి తలిదండ్రులం."

ఇంతసేపూ మౌనంగా కూచున్న బేగం ఒక్కసారి అందుకుంది, "ఒద్దంటేఒద్దు నజ్మా మన చేతుల్లో పెరిగిన పిల్ల. చేతులారా చంపుకోలేము."


"మరి. .మరి మన వంశమేమిటీ?" అన్నాడు కోపంగా.

". .కావాలంటే ఇమ్రానుకు మరో పెళ్ళి చేద్దాం" అన్నది తల దించేసుకుని.

ఖాన్ కళ్ళల్లో తళుక్కున మెరుపు మెరిసింది. అయినా అనుమానంగా అన్నాడు, "వాడు చేసుకో వద్దూ?"

"చేసుకుంటాడు. మా నాయన నేను ఏది చెబితే అదే చేస్తాడు. నజ్మాను కూడా చేసుకోనంటే ఒప్పించలేదూ?"

ఖాన్ సంతృప్తిగా ఊపిరి పీల్చాడు. "సరే డాక్టర్! వాడి ఇష్ట ప్రకారమే చెయ్యండి" అంటూ లేచాడు.



లేచి రావయ్యా ....

ఫోటో— జవ్వాది

మరుసటి రోజు రాత్రికే ఎమర్జన్సీ ఆపరేషన్ జరిగింది. అప్పటికే కొంత ఆలస్యమై పోయి నట్టుంది. తల్లి ప్రాణానికి ముప్పు రాకుండా పిండాన్నీ, గర్భకోశాన్నీ తీసి వెయ్యటం గగనమై పోయింది. అబిదా తన సర్వశక్తులూ ఉపయోగించి ఆఖరికి జయప్రదంగా చెయ్యగలిగింది. అయితే నజ్మాకు తెలివి రావటానికీ, అపద నుంచి పూర్తిగా బయట పడటానికీ రెండు రోజులు పట్టింది. ఆ రెండు రోజులూ ఇమ్రాన్, నజ్మాతల్లీ నరక యాతన అనుభవించారు.

బయట పడ్డ మృత శిశువు మగబిడ్డేనని తెలిసినప్పుడు అందరి కంటే ఎక్కువ బాధ పడ్డది ఖాన్. ఇమ్రాన్ ఆ విషయంలో నిర్లిప్తంగా ఉండి పోయాడు. నజ్మాను కాపాడు కోవడమే పరమ ధ్యేయంగా పెట్టుకుని ఆమెనే అంటి పెట్టుకుని ఉన్నాడు. శలవు పొడిగించాడు.

పదిహేను రోజుల తర్వాత నర్సింగ్ హోం నుంచి డిశ్చార్జ్ అయాక నజ్మాను వాళ్ళ తల్లి గారింటికే తీసి కెళ్ళారు. ఇమ్రాన్ కూడా అక్కడే ఉండిపోయాడు. అప్పు డప్పుడు ఇంటికెళ్ళి తల్లిని చూసి వచ్చేవాడు. లేదా వాళ్ళేవచ్చి చూసి పోయే

> **భయం**
>
> ట్యాంక్ బండ్ సాయం త్ర
> ఇంద్రధనుస్సు పోలిక
> రాత్రి కాస పడి‌ంటే
> బ్రతుకు భయం - కాటుక!
>
> \- ఎల్లోరా

వారు. తండ్రితో మాట్లాడటమే మానేశాడు.

నజ్మా పూర్తిగా కోలుకోటానికి మరో నెల రోజులు పట్టింది. తనకిక పిల్లలు పుట్టరనే విషయం తెలియగానే అమితంగా బాధ పడ్డది. భర్త ఒళ్ళో ఒరిగిపోయి ఏకధారగా ఏడ్చింది. ఇమ్రాన్ ఓదార్చాడు. "ఏమిటిది నజ్మీ! ఎందుకేడుస్తావు? మనకు పిల్లలు లేక పోతే ఏం? నాకునువ్వూ నీకు నేనూ ఉన్నాం కదా? అంత చాలదూ?. . . అంతగా కావాలనుకుంటే ఎవరినైనా పెంచుకుందాం."అంటూ ఎన్నో విధాల ఓదార్చాడు. అయినా నజ్మా దుఃఖం తగ్గలేదు. దీని కంతకీ తన మూర్ఖత్వమే కారణమేమోనని నజ్మాతల్లి లోలోపలే కుమిలి పోతూంది.

మరో నెల తర్వాత నజ్మాతో కలసి అమెరికా తిరిగి వెళ్ళి పోవటానికి సన్నాహాలు మొదలెట్టాడు ఇమ్రాన్. అది తెలియగానే ఖాన్‌కు చురుకు పుట్టింది. భార్యను సంప్రదించాడు. ఆమె మౌనంగా ఉండి పోయింది. లాభం లేదనుకుని తానే ముందడుగు వేశాడు. వదినె గారిని పిలిపించాడు.

ఎందుకు పిలిపించాడో తెలీక నజ్మాతల్లిఏమేమో హించుకుంటూ భయం భయంగానే వచ్చింది. రాగానే జనాన్ ఖానాలోకి వెళ్ళింది. అక్కడ బేగం ఒక బల్ల మీద పాందాన్ ముందర కూచుని వక్కలు కత్తిరిస్తూంది. అక్కయ్యను అప్యాయంగా ఆహ్వానించి తన ప్రక్కనే కూచో బెట్టుకుంది.

"ఏం చెల్లీ! ఎందుకు పిలిపించారు మరదిగారు?" కొంచం ఆదుర్దాగానే అడిగింది నజ్మాతల్లి

బేగం సూటిగా చెప్పకుండా "నజ్మాకెలా ఉంది?" అని ఎదురు ప్రశ్న వేసింది.

నజ్మాతల్లి జవాబు చెప్పేలోగానే ఖాన్ లోపలికి అడుగు పెట్టాడు, "ఆదాబ్ భాబీ' అంటూ

ప్రతి నమస్కారం చేసి, తలనిండా ముసుగు వేసుకుని, ఇంకొంచెం ఒదిగి కూచుంది నజ్మాతల్లి.

ఎదురుగా ఉన్న మరో బల్ల మీద ఆసీనుడై

వాడు ఖాన్. కాసేపాగి, "నజ్మా కులాసాయేనా వదినా?" అని అడిగాడు.

"కులాసాలేదు. ఇప్పుడిప్పుడే ఫోన్ చేస్తూంది."

"ఇబ్రహీమ్ అక్కడే ఉంటున్నాడా?"

"ఆ... మీకు తెలీదా?"

"ఏదీ, వాడి మధ్య కనిపించటమే లేదు. ఇప్పుడు ఇంట్లోనే ఉన్నాడా?"

"లేడు ఎటో వెళ్ళాడు."

"ఊ. తిరిగి అమెరికా వెళ్ళి పోతున్నాట్టగా?"

"..అవును.. వెళ్తున్నారు" అన్నది, ఇద్దరూ వెళ్తున్నారు అని స్ఫురింపచేస్తూ.

అది గమనించనట్టుగానే, "ఎప్పుడు?" అని అడిగాడు.

"ఎప్పుడు సీట్లు దొరికితే అప్పుడు వెళ్తారట."

ఇద్దరూ మౌనం వహించారు. బేగం వెక్కిళ్ళు కత్తిరిస్తూనే ఉంది.


# తెల్ల మచ్చల వైద్యం

## వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి [illegible] తెలుపు [illegible] కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారి పోవడం మొదలవుతుంది. మరియు శీఘ్రంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంతో బాగా పనిచేస్తుందో చూడండి. [illegible] వేలకొలది రోగులు [illegible] పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ [illegible] ఉచితంగా పంపుతున్నాం. [illegible] వ్రాయుడి.

ఈ వైద్యం కోసరమందునుఎవరైనా చేయవచ్చునువిశ్వసనీయమైనఫలితాన్నిచూచిమెచ్చుకొండి.

BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)





## శుభవార్త

నాడీప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు

## డా॥ ఎస్. ఎస్. రావు, M.B.H., R.M.P.

గారిని సంప్రదించండి:

### రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,

ప్లాట్ నెం. 471, జూబ్లీహిల్సు కో-ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్సు బంజరా హిల్స్ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్ - 500 034
( నాంపల్లినుండి బస్సురూట్ 185 )

శరీర బలహీనత, పూటగా పెరుగుట గాని, చిన్నప్పటి నుండి సన్నగా నుండి ఏ మందు వలనను లావు కాకపోవుట, అంగములు పుండవలసిన సైజులో పుండకపోవుట, నరముల బలహీనత, మానసిక వ్యాధులు, ఫిట్సు, భయం, గుండెదడ, రక్త ప్రసరణ ఎక్కువ గావడం, లేక తక్కువ గావడం, సర్వ విధములగు దగ్గులు, ఉబ్బసం, పొత్తికడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపు నొప్పి, గ్యాస్ట్రిక్‌ట్రబుల్స్, లివర్ జబ్బులు, కడుపులో గాలి చేరుట, స్త్రీల ఋతుబ్బుకుట్టు నొప్పి, కుసుమవ్యాధి ( ఏ రంగైనా సరే ), మూత్రవ్యాధులు, మూలశంక, సుఖవ్యాధులు, స్త్రీలకు గాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, వీపునొప్పి, నడుంనొప్పి, కీళ్ళవ్యాధులు, వాపు, నీరు చేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా చర్మము దళసరి ఎక్కుట, బోదవాపు, జ్వరము, పక్షవాతం మొదలైన వ్యాధులు దీర్ఘవ్యాధులుగా పరిణమించినప్పుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలము: ఉ. 7 గంటల నుండి సా. 5 గంటల వరకు
పరీక్ష ఫీజు: రూ. 15/—. చికిత్సకు అదనం.

(ప్రతి నెల క్యాంపులు:— 5వ తేదీ కర్నూలు—న్యూఉడిపి హోటల్ (పెద్దమార్కెట్‌వద్ద); 6 వ తేదీ గుంటకల్ — శ్రీలాడ్జి; 7 వ తేదీ కడప—ద్వారకా లాడ్జి; 8 వ తేదీ తిరుపతి — భీమాస్ అనెక్స్‌లాడ్జి; 9, 10 తేదీలు మద్రాసు — కోమలవిలాస్, నెం. 5, ఫ్రాన్సిస్ జోసఫ్ స్ట్రీట్ జి.టి. ); 11 వ తేదీ నెల్లూరు—హోటల్ సింహపురి; 12 వ తేదీ గుంటూరు — ఉడిపి కృష్ణభవన్, స్టేషన్‌రోడ్; 13, 14 తేదీలు రాజమండ్రి — శాంతినివాస్ (మెయిన్‌రోడ్డు); 15, 16 తేదీలు వైజాగ్ — బృందావన్ లాడ్జి, డాబా గార్డెన్సు; 17 వ తేదీ విజయవాడ — మోడరన్ కేఫ్ లాడ్జి (గాంధీనగర్); 18 వ తేదీ ఖమ్మం—మయూర్ కేఫ్, (శేష్‌మహల్ లాడ్జి); 19 వ తేదీ వరంగల్—హోటల్ నటరాజ్; 20వ తేదీ నుండి హైద్రాబాద్.

Swastik


కాసేపాగి మళ్ళీ అందుకున్నాడు ఖాన్. "చూడండి వదినా! ఇప్పుడు మిమ్మల్ని ఎందుకు పిలిపించానో అర్థంకాక సతమతం ఔతూ ఉంటారు. మన కుటుంబంలో మిగిలిన వాళ్ళల్లో అందరి కంటె పెద్దవారు మీరే. ఏ సమస్య వచ్చినా మీతోనే చెప్పుకోవాలి... కాబట్టి నేను చెప్పేది కాస్త సావధానంగా వినాలి" అని ఆగిపోయాడు.

ఇదంతా దేనికి ఉపోద్ఘాతమో అంతు పట్ట లేదు నజ్మాతల్లికి.

"మా నాన్నగారికి అన్నయ్యా, నేనూ ఇద్దరమే సంతానం. అన్నయ్యకు నజ్మా ఒక్కర్తే సంతానం, నాకు ఇబ్రహీమ్ ఒక్కడే. మనం వేరువేరు ఇండ్లల్లో ఉంటున్నా మనది ఒకే కుటుంబం. అందుకే మన వంశాభివృద్ధి కోసం పరాయి వాళ్ళ జోలి లేకుండా, ఇబ్రహీమ్‌కు బొత్తిగా ఇష్టం లేకున్నా నేనే బలవంతాన ఇబ్రహీమ్‌కూ నజ్మాకు పెళ్ళి జరిపించాను. కాని ఖర్మం చాలక పాపం నజ్మా బేటీకి ఇక సంతానం కలిగే యోగ్యత లేకుండా పోయింది. అంతా అల్లా ఇచ్చ! మన చేతుల్లో ఏముంది గనక... కాని.. కాని. మన వంశం ఇంతటితో ఆగి పోకూడదుగా? ఏమంటారు వదినా?"

ఏమనాలో తోచలేదు నజ్మాతల్లికి. కూతురి దుర్గతి జ్ఞాపకం చెయ్యగానే దుఃఖం పొంగు కొచ్చింది. కొంగుతో కళ్ళద్దు కుంటూ కూచుంది.

"చెప్పండి వదినా!.. ఏం చేద్దామంటారు?" రెట్టించాడు ఖాన్.

విధిలేక నోరు కదిపింది, "నన్నేం చెప్ప మంటారు?... మీరే చెప్పండి."

"...మన వంశం నిరవధికంగా సాగి పోవా లంటే నాకు తోచిందల్లా ఒక్కటే... మీకు అభ్యంతరం లేక పోతే అదే చేద్దాం."

'ఏమిటది?' అన్నట్టు తలెత్తింది.

ఖాన్ తల దించుకుని, "ఇబ్రహీమ్‌కు ఇంకో పెళ్ళి చేద్దాం" అన్నాడు.

నజ్మాతల్లి షాక్ తిన్నట్టు అదిరి పడ్డది. దుఃఖం కట్టలు తెగింది. బాహాటంగానే కన్నీళ్ళు కారుస్తూ వెక్కటం మొదలెట్టింది. బేగం ఆమె భుజం చుట్టూ చేతులు వేసి, "వూర్కో అక్కా! వూర్కో" అంటూ ఓదార్చింది.

ఖాన్ చెప్పుకు పోయాడు, "మీరిలా బెంబేలు పడిపోతే ఎలా?.. ఉన్న సమస్యకాస్త, మీరు పెద్దలు మీ ముందుంచాను. మీరే నిర్ణయించాలి."

ఆమె వెక్కుతూనే, "కాని.. కాని నజ్మా..? అన గలిగింది.

"నజ్మాకేం? నజ్మా మాత్రం మా కూతురు కాదూ? దానికి అన్యాయం చేస్తామా?.. ఆ వచ్చే రెండో భార్య కేవలం సంతానార్థమే. నజ్మా ఎప్పటి లాగే ఈ ఇంటి మహారాణిలా, పట్టమహిషిగా ఉండిపోతుంది... వదినా! నేను చెప్పేది కొత్తేమీ కాదనీ, మన మత సాంప్రదాయానికి విరుద్ధం కాదనీ, అనాదిగా జరుగుతూన్నదేననీ మీకూ తెలుసు. మీరు కాస్త నిదానంగా ఆలోచిస్తే, మీకే అర్థమవుతుంది... ఆఁ మీరు అంగీకరిస్తే, ఇబ్రహీమ్ అమెరికా వెళ్ళక పూర్వమే చేసేద్దాం.. ఇద్దరు ముగ్గురు అమ్మాయిల తండ్రులను కదిపి

చూశాను. వాళ్ళూ సిద్ధంగానే ఉన్నారు. తొందరేం లేదు, ఆలోచించి నింపాదిగానే మీ అభిప్రాయం చెప్పండి'' అని లేచి వెళ్ళిపోయాడు.

నజ్మా తల్లి బరువు గుండెతో ఇంటికి తిరిగి వచ్చేసింది. కూతురు ఎదురు పడగానే గతుక్కుమంది. తాను మోసుకొచ్చిన దుర్వార్త ఎలా వెల్లడి చెయ్యాలో తోచలేదు. కూతుర్ని తప్పుకుని లోనికి వెళ్ళాలని చూసింది. కాని, నజ్మా అడ్డు పడి, తల్లి చేతులు పట్టుకుని సూటిగా చూస్తూ, ''ఏమైంది అమ్మీ? చిన్నాన్న ఎందుకు పిలిపించారు?'' అని అడిగేసింది.

ఆ చూపులు భరించలేక పోయింది నజ్మా తల్లి. అమాంతంగా కూతుర్ని కావలించుకుని బావురుమంది. నజ్మా మెల్లిగా తల్లిని తీసుకెళ్ళి సోఫాలో కూచో బెట్టింది. తల్లి కొంచెం తమాయించుకున్నాక, ''చెప్పు అమ్మీ! ఏం జరిగింది?'' అని మళ్ళీ అడిగింది.

''ఏం చెప్పను తల్లీ! చెప్పటానికి నోరురావటం లేదు''

''ఏదేం ఫరవాలేదు అమ్మీ! నువ్వేం చెప్పినా వినటానికి సిద్ధంగా ఉన్నాను.''

నజ్మా తల్లి ఏడుస్తూనే అంతా చెప్పేసింది. ''మీ చిన్నాన్న నీకు ఇంత అన్యాయం తల పెడతాడని అనుకోలేదు తల్లీ!'' అంటూ మళ్ళీ కూతుర్ని కావలించుకుని ఏడ్చింది.

నజ్మాలో చలనం లేదు. ఏడ్వలేదు. కన్నీరు కూడా కార్చలేదు. శూన్యంలోకి తదేకంగా చూస్తూ మౌనంగా కూచుంది. కాసేపటికి తల్లి చేతుల్ని మెల్లిగా తొలగించి, లేచి తిన్నగా తన గదిలోకి వెళ్ళి పోయింది. తల్లి కూతురు పోసే చూస్తూ ఉండి పోయింది. ఇమ్రాన్ వచ్చేదాకా అలానే కూచుని ఉంది.

ఇమ్రాన్ గదిలోకి అడుగు పెట్టగానే ఎంతో సంతోషంగా అన్నాడు, ''పెద్దమ్మా! అంతా సెటిలై పోయింది. ఇంకా పదిహేను రోజుల్లోనే మా ప్రయాణం. పెద్దమ్మా! ఇంకో విషయం. నీ పాస్‌పోర్టు, వీసా కోసం కూడా ప్రయత్నం చేశాను. పాస్‌పోర్టు దొరకొచ్చు, కాని వీసాకు ఆలస్యమవుతుంది. మేమక్కడికి వెళ్ళాక, అక్కణ్ణించి వీసా పంపిస్తాము. నువ్వూ మా దగ్గరకొచ్చేయి. ఇక్కడ ఒంటరిగా ఎన్నాళ్ళుంటావు? అక్కడ నజ్మాకు తోడుగా ఉంటుంది. ఏమంటావు పెద్దమ్మా? వస్తావు కదూ?''

పెద్దమ్మ జవాబివ్వలేదు. కొంచెం ఆగి, ''ఇమ్రాన్! నువ్వు వెళ్తున్నట్టు మీ నాన్నగారికి చెప్పావా?'' అన్నది.

''ఇంకా లేదు.''

''అయితే ముందు వెళ్ళి చెప్పిరా.''

''ఏం?''

''..నిన్నోసారి రమ్మన్నారు.''

''ఎప్పుడు?''

''ఇందాకే''

''ఫోన్ చేశారా?''

''లేదు. నేను వెళ్తే చెప్పారు.''

''నువ్వు వెళ్ళావా?. దేనికి?''

వైజ్ఞానిక రంగంలో ఎప్పుడూ కొత్త రచనల్ని చదువుతుండాలి. సాహిత్య రంగంలో పాతవి చదువుతుండాలి. ఎంత పాత పుస్తకాలైతే అంత ఆధునికంగా కనిపిస్తాయి.

— బల్వర్

''నువ్వు వెళ్ళిరా'' అంటూ లేచి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

ఇమ్రాన్ అయోమయంగా చూస్తూ ఉండి పోయాడు. ''నజ్మా!. నజ్మా!'' అంటూ నజ్మా గదిలోకి వెళ్ళాడు.

నజ్మా మంచం మీద కాళ్ళు ముడిచి మోకాళ్ళు చేతులకట్టుకుని, మోకాలి మీద తల ఆన్చి, కూచుని ఉంది. ఇమ్రాన్ గదిలోకి రాగానే తలెత్తింది.

''ఏమిటిది నజ్మా! ఏమైంది? పెద్దమ్మ అలా ఉందేం?'' అంటూ దగ్గరికొచ్చాడు.

ఏమీ లేదన్నట్టు తల ఊపింది నజ్మా.

''కాదు, ఏదో జరిగింది. నీ మొహంలో కూడా కళ లేదు. నాతో చెప్పవ నజ్మా?'' అంటూ వీపు మీదుగా చెయ్యి వేసి ప్రక్కనే కూచున్నాడు.

నజ్మా తల వంచుకుని, ''చిన్నాన్న నిన్ను రమ్మన్నారట, వెళ్ళిరా'' అన్నది.

''నువ్వూ అదే మాటా?. అసలు ఏం జరిగిందో చెప్పరేమిటి?''

''నువ్వు ముందు వెళ్ళిరా?.''

ఇమ్రాన్ విసురుగా లేచాడు. ''సరే, అయితే అదేదో అక్కడే కనుక్కొని వస్తాను'' అంటూ గుమ్మంకేసి నడిచాడు. కాని వెనక నుంచి ''ఇమ్రూ! అన్న తియ్యని పిలుపు వినపడగానే ఆగి, వెనక్కు తిరిగాడు.

నజ్మా మెల్లిగా మంచం దిగి, అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళి, భర్త ముందు నిలుచుంది, అతని కళ్ళల్లోకి నిశితంగా చూస్తూ.

''ఏమిటి నజ్మా?'' అంటూ ముందుకు అడుగు వేశాడు ఇమ్రాన్.

నజ్మా ఒక్కసారి భర్తను గాఢంగా పెనవేసుకుంది.

''అరె, ఏమైంది నజ్మా?'' అంటూ ఇమ్రాన్ నజ్మా మొహం పైకెత్తి ముద్దుల వర్షం కురిపించాడు...హఠాత్తుగా నజ్మా విడిపోయి, ''వెళ్ళు. వెళ్ళిరా'' అంటూ వెనుదిరిగింది. ఇమ్రాన్ అలానే కాసేపు నిలుచుని, బయటికి వెళ్ళిపోయాడు.

నజ్మా కిటికీ దగ్గరకెళ్ళి, ఇమ్రాన్ కనుమరుగయ్యే దాక చూస్తూ నిలుచుంది. ఆ తర్వాత వెళ్ళి గది తలుపులు బిగించి, లోపల్నించి గడియ

జాతీయాభిమానం లేనిదే ప్రజా సాహిత్యం వెలువడదు. ఆత్మ విశ్వాసం లేనిదే జాతీయ భావం ఏర్పడదు. స్వాతంత్ర్యం లేనిదే ఆత్మవిశ్వాసం కలగదు.

— జ్టాక్

వేసింది. తిన్నగా వెళ్ళి టేబిల్ దగ్గర కూచుంది. ప్యాడ్, పెన్ తీసి గబగబా రాయడం మొదలుపెట్టింది.

''ప్యారే ఇమ్రూ,

నీకు జ్ఞాపకముందో లేదో, చిన్నప్పుడు మనమంతా కలిసి ఆటలాడుకునేప్పుడు, ఒకసారి పెళ్ళి ఆట ఆడుకుందామనుకున్నాం. నువ్వు పెళ్ళి కొడుకుగా, నేను పెళ్ళి కూతురుగా ఉండాలన్నారు అందరూ. కాని నువ్వు 'ఛీ పొండి, నజ్మా నా చెల్లెలు' అన్నావు...నేను బిత్తరపోయాను. చెల్లెలు భార్య ఎందుక్కాకూడదో నాకు అప్పుడు అర్థం కాలేదు. ఆ భావన నీలో అప్పుడే అంకురించిందేమో. రెండేళ్ళ క్రితం మన పెళ్ళి ప్రస్తావన వచ్చినప్పుడు నువ్వు అదే మాట అన్నావట. కాని నా మనసులోని మాట నీకెప్పుడూ వెల్లడి చెయ్యలేదు. చిన్నప్పటి నుంచీ నేను నిన్ను నా ఇహలోక దేవుడిగానే ఆరాధించాను. నువ్వు లేని జీవితం వృథా అనుకునేదాన్ని. చిన్నాన్న, చిన్నమ్మ మాటలు విని నువ్వు పెళ్ళికి ఒప్పుకున్నావని తెలిసినప్పుడు నేనెంతగా ఆనందపడ్డానో నువ్వు ఊహించలేవు. కాని ఆశ్చర్యమేమిటంటే, ఈ రెండేళ్ళలో నువ్వు నా మీద పెంచుకున్న ప్రేమకు ఏంతమాత్రం తులతూగదు నా ఆరాధన. ఒకనాడు చెల్లెలన్నది నువ్వేనా అని అనుమానం వేస్తుంది. కాని ఏం లాభం? విధి వక్రించింది. భార్యగా నా కర్తవ్యాన్ని నేను నెరవేర్చుకోలేక పోయాను. నీకు వారసుణ్ణి ఇవ్వలేక పోయాను. ఇక ఎప్పటికీ ఇవ్వలేను కూడాను. బహుశా, రక్తసంబంధాల గురించి నీకున్న అనుమానాల్లో నిజం ఉందేమో. మనం కేవలం అన్నా చెల్లెళ్ళుగానే ఉండిపోవాల్సిందేమో.

''పిల్లలు లేని దాంపత్యం వ్యర్థం. అదే అంటారు చిన్నాన్న. అందుకే నిన్ను మరో పెళ్ళి చేసుకోమంటున్నారు. అందులో తప్పేం లేదు. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యే నేమో మన మతంలో బహు భార్యాత్వానికి తావిచ్చారు. కాని నాకు తెలుసు— నువ్వు ఈ తరం వాడివని ఆధునిక భావాల గలవాడివని. ఈ సిద్ధాంతాల్ని ఒప్పుకోవు. ఒక భార్య బ్రతికుండగా మరో భార్యను చేపట్టడం పాప మంటావు. నీ సహచర్యంలో నాకూ కొంత ఆ భావాలే అబ్బినాయి. మరో భార్యతో నిన్ను పంచుకోలేక విడాకులివ్వచ్చు. కాని ఇమ్రూ! నీకు దూరంగా నేను బ్రతకలేను. అందుకే ఈ సమస్యకు ఏకైక పరిష్కార మార్గంగా, నీ జీవితంలోంచి శాశ్వతంగా తొలగి పోతున్నాను. ఆత్మహత్య మహాపాతకం కావచ్చు, కాని గత్యంతరం లేదు. నా ఇష్ట దైవంగా నన్ను క్షమిస్తావు కదూ?

''ఈపాటికి నువ్వు మీ నాన్నగారిని ధిక్కరించి తిరిగి వచ్చేస్తుంటావు. అందుకే తొందరగా ముగించేస్తున్నాను. నిన్ను చూస్తే నా ధైర్యం సడలి పోవచ్చు.

''నా చివరి కోరిక మన్నిస్తావా? వెంటనే వెళ్ళి నాన్నగారిని క్షమాపణ వేడుకో, మళ్ళీ పెళ్ళికి ఒప్పుకో. అప్పుడే నా ఆత్మకు శాంతి చేకూరుతుంది.

''చివరి వూపిరి వరకూ నిన్నే స్మరించే

నజ్మా.'' ✱